త్రివర్ణ శోభితం

అంబరాన్నంటిన స్వాతంత్య్ర దినోత్సవ సంబురాలు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్తీలు, కాలనీలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతం పాడుతూ జెండా వందనం చేశారు. పాఠశాలల్లో చిన్నారులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, వివిధ పార్టీల నాయకులు తమ పరిధిలోని ప్రాంతాల్లోకి వెళ్లి జాతీయ జెండాను ఎగురవేశారు. కాలనీ రోడ్లు, బస్తీ గల్లీలను మువ్వన్నెల జెండాలతో అలంకరించుకొని దేశభక్తిని చాటుకున్నారు. జై హింద్.. వందే మాతరం.. భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ఈ ప్రాంతాలు మార్మోగాయి. – ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం

అంబేడ్కర్ కళాశాలలో జిమ్నాస్టిక్స్ చేస్తున్న విద్యార్థులు



స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో సెయింట్ మేరీస్ విద్యార్థులు





రాంనగర్ సెయింట్ పాయిస్ హైస్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శన



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ రాజు



ఇందిరాపార్కు చౌరస్తాలో కార్పొరేటర్ రచనశ్రీ



అంబర్‌పేటలోని రాజ్‌పుత్ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



అల్లూరి సీతారామరాజు వేషధారణలో చిన్నారి



ఇంగ్లిష్ యూనియన్ స్కూల్‌లో.. గోవర్ధన్‌రెడ్డి



కాచిగూడ ఆర్టీసీ డిపోలో.. డిపో మేనేజర్ రఘు



కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో.. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్



అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో.. ఇన్‌స్పెక్టర్ అశోక్



సర్కిల్-16 కార్యాలయంలో.. డీఎంసీ మారుతీ దివాకర్



నారాయణగూడ ఐపీఎంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న టీఎన్‌జీవోస్ సీయూపీ అధ్యక్షుడు డా సత్యనారాయణగౌడ్



చిక్కడపల్లి కమ్యూనిటీహాల్‌లో జెండాను ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.పార్థసారథి



నగర కేంద్ర గ్రంథాలయంలో.. పర్సన్ ఇన్‌చార్జి పలని కదిరవన్



జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ కార్యాలయంలో వేడుకలు



బాగ్‌అంబర్‌పేటలో.. మాజీ ఎంపీ వి.హనుమంతురావు



డీడీ కాలనీలో.. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు



బాగ్‌అంబర్‌పేటలో.. కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి



అంబర్‌పేట డివిజన్‌లో.. కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్



బాగ్ అంబర్‌పేటలో.. మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి



గోల్నాక శాంతినగర్‌లో.. ఎమ్మెల్యే సతీమణి కాలేరు పద్మా



నల్లకుంట బ్రాహ్మణ హాస్టల్‌లో జెండాకు వందనం చేస్తున్న ఏపీ విశ్రాంత డీజీపీ వై.వెంకటరమణ సుబ్బారావు



తిలక్‌నగర్‌లో స్వాతంత్య్ర వేడుకల్లో సికింద్రాబాద్ ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ భరత్‌భూషన్ కపూర్



నర్సింహబస్తీలో వేడుకల్లో కాంగ్రెస్ నేతలు యాదగిరిగౌడ్, కృష్ణగౌడ్



బర్కత్‌పురలో.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు



రాంనగర్ మీసేవ కేంద్రం వద్ద జరిగిన వేడుకలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, సయ్యద్ అస్లాం



ముషీరాబాద్ బీజేపీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్



గవర్నర్ దత్తాత్రేయ నివాసం వద్ద జెండాను ఎగరవేస్తున్న దత్తాత్రేయ సతీమణి వసంత



స్వాతంత్య్ర దినోత్సవంలో బీఆర్‌ఎస్ నేతలు ఎమ్మెన్ శ్రీనివాసరావు, మనోజ్‌కుమార్‌గౌడ్



సుందరయ్య పార్కులో జెండాను ఆవిష్కరించిన ఆర్.వివేక్



గాంధీనగర్ డివిజన్‌లో.. కార్పొరేటర్ పావని, నాయకులు



కార్మిక శాఖ కార్యాలయంలో.. కమిషనర్ కృష్ణఆదిత్య



వివేక్‌నగర్‌లో అసోసియేషన్ ప్రతినిధులు

ఆటపాటలతోనే పిల్లల్లో మానసికోల్లాసం

సీఎం సీపీఆర్‌వో అయోధ్యరెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆటపాటలు శారీరక దారుఢ్యంతో పాటు పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ముఖ్యమంత్రి సీపీఆర్‌వో అయోధ్యరెడ్డి అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటపాటల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాలోత్సవం యూట్యూబ్‌ను ఆవిష్కరించారు. అనంతరం అయోధ్యరెడ్డి మాట్లాడుతూ... పిల్లలంతా ఒకే కుటుంబం అనే విశ్వజనీన భావనకు పట్టం కట్టే విధంగా బాలోత్సవం సంస్థ కృషి చేస్తుందన్నారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆటపాటలు ప్రతిభా పాటవాలతో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త చొక్కారపు వెంకటరమణ, సీనియర్ జర్నలిస్టు సుందరశ్రీనివాస్, తెలంగాణ బాలోత్సవం ప్రెసిడెంట్ భూపతి వేంకటేశ్వర్లు, కార్యదర్శి ఎన్.సోమయ్య, ఉపాధ్యక్షులు కె.సుజావతి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రసాయనాల గోదాంలో అగ్నిప్రమాదం

అంబర్‌పేట: రంగుల గోదాంలో స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన గురువారం అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాక వడ్డెరబస్తీ సమీపంలో అరవింద్ రంగుల గోదాంను నిర్వహిస్తున్నారు. రసాయనాలను కలిపే క్రమంలో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా దట్టమైన పొగలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు మంటలు అదుపులోకి తెచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టుబోర్డు చైర్మన్ ప్రొ. మ్యాడం వెంకట్‌రావు అన్నారు. గురువారం కాచిగూడలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం మెడికల్ అండ్ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మేగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను పంపిణీ చేశారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ముషీరాబాద్: దాయార మార్కెట్‌లోని ప్రొకేర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ గురువారం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముషీరాబాద్, రాంనగర్, బోలక్‌పూర్, బాకారం తదితర ప్రాంతాల నుంచి సుమారు వేయి మంది హాజరై ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ వైద్య శిబిరాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మౌలానా ఫసీదుద్దీన్, మక్కా మసీద్ ఇమామ్ డాక్టర్ హాఫీజ్ మహ్మద్ రిజ్వాన్ ఖురేషి తదితరులు హాజరయ్యారు. డాక్టర్ మహ్మద్ వసీమ్, డాక్టర్ జె.వినోద్‌కుమార్, డాక్టర్ మహ్మద్ రాహూఫ్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

సర్వాయి పాపన్న జయంతి మహోత్సవ కమిటీ కన్వీనర్‌గా నారాయణగౌడ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి మహోత్సవ కమిటీ కన్వీనర్‌గా తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్‌ను ప్రభుత్వం నియమించింది. సర్వాయి పాపన్న స్వస్థలమైన జనగామ జిల్లాకు చెందిన అంబాల నారాయణగౌడ్ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

కాచిగూడ: విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత అన్నారు. గురువారం కాచిగూడలోని వైశ్య హాస్టల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు పాల్గొని కల్వ సుజాతకు ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యాభివృద్ధికి వైశ్య హాస్టల్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్యహాస్టల్ ట్రస్టుబోర్డు చైర్మన్ గుడుగుంట్ల ధనుంజయ్, హాస్టల్ అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్, పబ్బతి రవి ప్రసన్నకుమార్, పొద్దటూరి రాజేశ్వర్ రావు, విశ్వనాథం నాగేష్, కూర రఘువీర్, నీల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమగ్రతను విద్యార్థులు కాపాడాలి

టీజేఎస్ అధినేత ప్రొ. కోదండరాం

చిక్కడపల్లి: అశోక్‌నగర్‌లో అమిగోస్ ఐఏఎస్ అకాడమీలో గురువారం జాతీయజెండాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీజేఎస్ అధినేత ప్రొ. కోదండరాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఉన్నతమైన అధికార బాధ్యతలను చేపట్టి జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడాలని సివిల్స్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అమిగోస్ సంస్థ డైరెక్టర్ రమణారెడ్డి, ప్రొ. గణేశ్, అడ్మిన్ మంజునాథ్, చీఫ్ మెంటర్ కళ్యాణ్, ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

ముషీరాబాద్: దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని భోలక్‌పూర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కె.ఎం.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం భోలక్‌పూర్‌లోని గంగపుత్ర సంఘం భవనంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గంగపుత్ర సంఘం మహిళలు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందిస్తూ వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ గంగపుత్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు పి.లక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శి కవిత, నాయకులు బైరు ఆనంద్, శ్రీరాములు, బాబూరావు, వినోద్, నీరజ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్‌లో కొనసాగుతున్న జూడాల నిరసన

నల్లకుంట: కోల్‌కతాలో సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్‌ను రేప్ చేసి చంపిన ఘటనను నిరసిస్తూ ప్రభుత్వ బోధన వైద్యుల సంఘం(టీటీజీడీఏ) పిలుపు మేరకు గురువారం నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో 23 మంది జూనియర్ డాక్టర్లు రెండో రోజు కూడా ఓపీ విధులకు దూరంగా ఉన్నారు. దీంతో ఫీవర్ ఓపీ విభాగంలో వైద్య సేవల్లో తీవ్ర అంతరాయం కలిగింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇన్‌పేషంట్స్ వార్డులో మాత్రం రోగులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా వైద్య సేవలు అందించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో పలువు వైద్యులు బదిలీ అయ్యారు. కాగా వారి స్థానంలో కొత్తవారు ఎవరూ రాకపోవడం, జూనియర్ డాక్టర్స్ విధులు బహిష్కరించడంతో చికిత్సలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయి.

కామ,క్రోధాలను జయిస్తేనే నిజమైన స్వాతంత్య్రం

రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద

కవాడిగూడ: కామ క్రోధాలను జయిస్తేనే నిజమైన స్వాతంత్య్రం లభించినట్లని రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద చెప్పారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ రామకృష్ణ మఠంలో నిర్వహించిన లవ్ ఇండియా సర్వ్ ఇండియా కార్యక్రమంలో స్వామి బోధమయానంద ప్రసంగించారు. కామాన్ని జ్ఞానమనే ఖడ్గంతో జయించాలని ఆయన అన్నారు. ఇంద్రియాల నుంచి స్వాతంత్య్రం పొందితేనే నిజమైన స్వాతంత్య్రం లభించినట్లు అవుతుందని అన్నారు. మొబైల్ ఫోన్ల నుంచి కూడా స్వాతంత్య్రం పొందాలని ఆయన సూచించారు. చెడు ఆలోచనల నుంచి సదాలోచనల వైపు వెళ్లాలని యువతకు స్వామీజీ సూచించారు.



◆ 'లవ్ ఇండియా సర్వ్ ఇండియా'అని స్వామి వివేకానంద ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువత సన్మార్గంలో నడిచి జీవితాలను సార్థకం చేసుకోవాలని కోరారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ... 78 ఏళ్ల స్వాతంత్య్ర భారతంలో ఎంతో ప్రగతిని సాధించామని అన్నారు. అయితే సాధించాల్సినది ఇంకా చాలా ఉందన్నారు. లక్ష్యం లేని సాధన నిరర్థకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీబీహెచ్ఈ అధ్యాపకులు, రామకృష్ణ మఠం వలంటీర్లు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అరుంధతినగర్‌లో మోకాలిలోతు నీరు వచ్చి చేరింది. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సుదర్శన్ థియేటర్ సమీపంలోని టీఆర్టీ క్వార్టర్స్ రోడ్డులో ఉన్న ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరడంతో ఇళ్లలోని సామగ్రి తడిసి పోయింది. 3గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించినప్పుడు రోడ్డు ఎత్తును పెంచారు. దీంతో వర్షపు నీరు పక్కనే ఉన్న ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు చెబుతున్నారు.



టీఆర్టీ క్వార్టర్స్‌లోని ఇళ్లలోకి చేరిన నీరు

బ్రాహ్మణ యువత సివిల్స్‌పై దృష్టి సారించాలి

ఏపీ విశ్రాంత డీజీపీ వైవీ సుబ్బారావు

నల్లకుంట: అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యాలపై దృష్టి సారించాలని ఏపీ విశ్రాంత డీజీపీ వైవీ.సుబ్బారావు బ్రాహ్మణ విద్యార్థులకు సూచించారు. రిజర్వేషన్ల కారణంగా ప్రైవేట్ రంగంలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలపైనే ఎక్కువగా ఆసక్తి చూపుతున్న నేటి బ్రాహ్మణ యువత సివిల్స్ లాంటి ఉన్నత చదువులపై దృష్టి సారించడం లేదన్నారు. దీంతో సివిల్స్ తదితర పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం న్యూనల్లకుంటలోని బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహంహాల్‌లో హాస్టల్ ట్రస్ట్, విద్యార్థులతో సమావేశం అయ్యారు. హాస్టల్ ట్రస్ట్ అధ్యక్షుడు మంత్రి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత డీజీపీ సుబ్బారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న బ్రాహ్మణ ప్రముఖులు ఏపీ ఇండస్ట్రీస్ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ఎస్పీ రామకృష్ణారావు, ప్రముఖ విద్యావేత్త విశ్రాంత విద్యాశాఖ అధికారి గుండమరాజు శ్రీనివాసరావును సన్మానించారు. ఈ సమావేశంలో ట్రస్ట్ ప్రతినిధులు ఆర్ఎస్‌కే. భూపాల్‌రావు, శ్రీనివాసరావు, యుగంధర్, నరేష్‌చందర్‌రావు, విద్యాసాగర్‌రావు, వేణుగోపాల్‌రావు, వార్డెన్ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.



వైవీ సుబ్బారావును సన్మానిస్తున్న బ్రాహ్మణ హాస్టల్ ట్రస్టు ప్రతినిధులు